క్లుప్తంగా

కాకాణి పూజితతో ఎమ్మెల్సీ భేటీ



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజితను పార్టీ నగర ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. నెల్లూరు డైకస్‌రోడ్డులోని కాకాణి నివాసంలో కలిసి పలు విషయాలపై చర్చించారు.

అన్నదానం



నెల్లూరు సిటీ: ధనలక్ష్మీపురంలోని సామంతుల వారితోపులో ఉన్న శ్రీవైభోగ క్షేత్రంలో మూడో వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవా సమితి సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

రెండు భవనాలపై చర్యలు



నెల్లూరు(బారకాసు): నగరంలో నిబంధనలు అతిక్రమించి నిర్మించిన రెండు భవనాలను బుధవారం చట్టపరంగా సీజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ నందన్ తెలిపారు. ఈమేరకు మాలేపాటి బాలకృష్ణ, కుసతం భాస్కర్‌లకు చెందిన వెంకటరామపురం, జేమ్స్‌గార్డెన్ ప్రాంతంలో నిర్మించిన భవనాలకు ఎన్‌ఎంసీ నుంచి పొందిన అనుమతిని అతిక్రమించి నిర్మించడంపై టౌన్‌ప్లానింగ్ విభాగాధికారులకు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో చార్జిషీట్ దాఖలు చేశామన్నారు. దీంతో కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు సదరు భవనాలపై చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అంతేకాకుండా కోర్టు వాయిదాలకు హాజరు కాకపోవడంతో వారికి నాన్‌బెయిల్ వారెంట్ కూడా జారీ చేసిందని, తదుపరి ఆదేశాల మేరకు సదరు భవనాల నుంచి రూ.9 కోట్ల జరిమానా లేక మూడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉందని తెలియజేశారు. అదేవిధంగా 11 అనధికార లేఅవుట్ల యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామన్నారు.

శేషవాహనంపై స్వామివారు



నెల్లూరు(బృందావనం): వేదాయపాళెంలోని స్వామిఅయ్యప్ప దేవస్థానంలో గురువాయూర్ మహావిష్ణు దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు బుధవారం శేషవాహనంపై దర్శనమిచ్చారు. ఉదయం అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణ, అభిషేకం, మహాకుంభ ఆరాధన, సుదర్శన హోమం, నివేదన, శాత్తుమొరై, తీర్థ ప్రసాద గోష్టి విశేషంగా నిర్వహించారు. రాత్రి స్వామివారికి శేషవాహనసేవ జరిపించారు. ఉభయకర్తలుగా జగన్నాథం- పద్మజ, పీటీ శ్రీనివాస్-భార్గవి దంపతులు, విష్ణుతేజ వ్యవహరించారు. నిర్వాహకులు జి.శేషగిరిరావు, కె.వెంకటరత్నం, జి.రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ అనీమియాను నివారిద్దాం



నెల్లూరు(అర్బన్): రక్తహీనత ఎక్కువై ప్రాణాంతకంగా మారుతున్న సికిల్ సెల్ అనీమియాను నివారించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత సూచించారు. ప్రపంచ సికిల్ సెల్ అనీమియా నివారణ కార్యక్రమాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను సంతపేటలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 19 నుంచి జూలై మూడో తేదీ వరకు సికిల్ సెల్ నివారణపై అవగాహన కార్యక్రమాలు జిల్లాలో నిర్వహిస్తున్నామన్నారు. అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలీ, డీఐఓ ఉమామహేశ్వరి, డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జాకీర్‌హుస్సేన్ నగర్ న్యూ కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటరెడ్డి మృతిచెందడంతో ఆయన భౌతికకాయానికి పార్టీ నగర ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం రాత్రి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): జిల్లాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 6, 7, 8 తరగతుల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీసీఓ పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని సంగం, ఆదురుపల్లి, బోగోలులోని గురుకుల పాఠశాలల్లో ఖాళీలకు ప్రవేశ పరీక్షను 25వ తేదీ ఉదయం ముత్తుకూరులోని గురుకులంలో నిర్వహిస్తారని తెలియజేశారు.

బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే జరిమానా

• కమిషనర్ నందన్



మాట్లాడుతున్న కమిషనర్ నందన్

నెల్లూరు(బారకాసు): బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని కమిషనర్ నందన్ ఆదేశించారు. నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని ఎన్‌ఎంసీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. నగర పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న బ్లాక్ స్పాట్స్‌ను పరిశుభ్రం చేసి గ్రీన్ స్పాట్స్‌గా మార్చిన అనంతరం ఆయా ప్రాంతాల్లో వ్యర్థాలు వేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలను నిరంతరం పర్యవేక్షించి వినియోగదారులకు జరిమానాలు విధించాలని సూచించారు. నగరవ్యాప్తంగా జరుగుతున్న డ్రెయిన్ కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించే పనులను ఈనెల చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలో చిన్న, పెద్ద డ్రెయిన్ కాలువల్లో జరుగుతున్న డీసిల్టేషన్ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని తెలిపారు. వ్యాపార, వాణిజ్యాలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్‌ల రెన్యువల్ ప్రక్రియను ప్రణాళికబద్ధంగా చేపట్టాలన్నారు. సచివాలయ పరిధిలో వారంలో కనీసం ఐదు రోజులు తప్పనిసరిగా ఫాగింగ్ ప్రక్రియను, దోమల నివారణ పిచికారీ మందులను స్ప్రేయింగ్ చేయించాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం ఎస్‌ఈ రామ్మోహన్‌రావు, ఈఈ రహంతు జానీ, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యుడు మదన్‌మోహన్, మలేరియా విభాగం అధికారి జీజియాబాయి, సూపరింటెండెంట్ సులోచన, శానిటేషన్ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.4.13 లక్షల రికవరీకి ఆదేశం



నెల్లూరు సిటీ: రూరల్ మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ నిధుల్లో రూ.4.13 లక్షల అవకతవకలు జరిగిందని, బాధ్యులైన వారి నుంచి రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు. రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక బుధవారం జరిగింది. డ్వామీ పీడీ గంగాభవానీ, జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి పాల్గొని, మాట్లాడుతూ గడిచిన ఏడాదిలో రూ.4 కోట్ల ఉపాధిహామీ నిధుల నుంచి రూరల్ మండలంలోని 17 పంచాయతీల్లో వివిధ పనులకు ఖర్చు చేశారన్నారు. రూ.2.33 లక్షలు ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగాయని, రూ.1.80 లక్షల పంచాయతీరాజ్ నిధులు దారి మళ్లినట్లు గుర్తించారు. మొత్తం నగదు రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు. ఏపీడీ గాయత్రిదేవి, ఎంపీడీఓ శైలేంద్రకుమార్ పాల్గొన్నారు.

వినియోగంలో లేని వాహనాలపై చర్యలు



నెల్లూరు(బారకాసు): రోజుల తరబడి వినియోగంలో లేకుండా రోడ్లపై అడ్డంకిగా ఉన్న వాహనాలను గుర్తించి టౌన్‌ప్లానింగ్ విభాగాధికారులకు తెలియజేసి తొలగించేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక ఆరోగ్యశాఖాధికారి చైతన్య శానిటేషన్ సెక్రటరీలకు సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 13/2 సచివాలయం వద్ద కార్మికుల అటెండెన్స్‌ను బుధవారం తీసుకున్నారు. వార్డులో డోర్ టు డోర్ చెత్త సేకరణను పర్యవేక్షించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల నుంచి పూడికతీసి రోడ్డుమీద వేసిన వెంటనే క్లియర్ చేయాలని సూచించారు.

జయభారత్‌కు రూ.2 లక్షల విరాళం



ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుకున్న పేదలు

నెల్లూరు(అర్బన్): నగరంలోని జయభారత్ ఆస్పత్రిలో పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు నగరానికి చెందిన బెజవాడ కృష్ణారెడ్డి తన 89వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రూ.2 లక్షలు విరాళాన్ని అందజేశారు. తన తల్లిదండ్రులు బెజవాడ రామచంద్రారెడ్డి, బుజ్జమ్మ జ్ఞాపకార్థం నగదును ఆస్పత్రి ట్రస్ట్ చైర్మన్ పొన్నలూరి సీతారామరెడ్డి ద్వారా బుధవారం అందజేసి పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీతారామరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కృష్ణారెడ్డి అందజేసిన విరాళంతో వంద మందికి ఉచిత ఆపరేషన్లు చేస్తామన్నారు. అందులో భాగంగా బుధవారం పది మందికి కంటి ఆపరేషన్లు చేశామన్నారు.

మర్యాదపూర్వకంగా..



ఎమ్మెల్సీ పర్వతరెడ్డితో మహమ్మద్ రవూఫుద్దీన్



ఆనం విజయకుమార్‌రెడ్డితో మహమ్మద్ రవూఫుద్దీన్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనారిటీ విభాగం అధికార ప్రతినిధిగా నియమితులైన మహ్మద్ రవూఫుద్దీన్ నగరంలోని రామ్‌జీ నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మైనారిటీ ప్రజల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పర్వతరెడ్డి సూచించారు. పార్టీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు సిద్దీఖ్, ముస్లిం సంచార జాతుల విభాగం అధ్యక్షుడు బాబా బాయ్, 14వ డివిజన్ అధ్యక్షుడు అబ్దుల్ మస్తాన్, మైనారిటీ నాయకులు షఫీ, మస్తాన్ ఉన్నారు.

• నెల్లూరు సిటీ: రూరల్‌లోని చింతారెడ్డిపాళెంలో వైఎస్సార్‌సీపీ రూరల్ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ రవూఫుద్దీన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సంచారజాతుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షాకీర్ బాబా, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్.సిద్దీఖ్, రూరల్ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హరిత యోగా పోస్టర్ ఆవిష్కరణ



నెల్లూరు (టౌన్): స్థానిక నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో నాయగో ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో హరిత యోగా పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ సమన్వయకర్త కీర్తి, యోగా డైరెక్టర్ స్వప్న, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తల్లి పేరు మీద చెట్లు నాటడం, పర్యావరణ విద్యా ప్రచారం కార్యక్రమాన్ని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలు గురువారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

వధూవరులకు ఆశీర్వాదం



నెల్లూరు సిటీ: నగరంలోని హెచ్‌ఎస్సార్ కల్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ యువనేత బాబు వివాహానికి పార్టీ రూరల్ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు. పార్టీ నగరాధ్యక్షుడు బొబ్బల శ్రీనివాస్‌యాదవ్, 28వ డివిజన్ ఇన్‌చార్జి నెల్లూరు మదన్‌మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్‌రావు, నాయకులు శ్యామ్‌సింగ్, ఆదిరెడ్డి, కనకట్ల మోహన్‌రావు ముదిరాజ్, సుబ్బారెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, అశోక్ దాస్ పాల్గొన్నారు.

22న అండర్-16 క్రికెట్ జట్టు ఎంపికలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఉన్న జిల్లా క్రికెట్ క్రీడా ప్రాంగణంలో ఈనెల 22న అండర్-16 క్రికెట్ జట్టు ఎంపికలు జరుగుతాయని జిల్లా క్రికెట్ సంఘ అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి కె.శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు తమ సొంత క్రిట్, వైట్ డ్రెస్‌కోడ్‌తో రావాలని కోరారు. ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రంతో రావాలన్నారు.

పార్కులకు శంకుస్థాపన

నెల్లూరు సిటీ: రూరల్ పరిధిలోని 18, 19, 20 డివిజన్లలో 14 పార్కులకు స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బుధవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.150 కోట్ల విలువ చేసే పార్కు స్థలాలను కబ్జాదారులకు చెందకుండా చేశామన్నారు.

రేపు డీకేడబ్ల్యూలో జాబ్‌మేళా

నెల్లూరు (టౌన్): ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు, సీడాప్ సంయుక్తంగా శుక్రవారం స్థానిక డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ గిరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 21 కంపెనీల ప్రతినిధులు హాజరైన ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. జిల్లాలో పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, ఏదైనా డిగ్రీ చదివిన నిరుద్యోగ యువత జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఆధార్‌కార్డు జెరాక్స్, బయోడేటా తీసుకరావాలన్నారు. మరిన్ని వివరాలకు 86398 67407, 80746 34065 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): స్థానిక భగత్‌సింగ్ కాలనీలోని సమావేశ మందిరంలో ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి అహ్మద్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

25 నుంచి ధర్మరాజస్వామి బ్రహ్మోత్సవాలు

నెల్లూరు(బృందావనం): ఈనెల 25 నుంచి జూలై 15వ తేదీ వరకు మూలాపేటలోని శ్రీకృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. నెల్లూరు ఆర్డీఓ అనూష, నుడా చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, జిల్లా దేవదాయశాఖ అధికారి జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొని, పలు సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

పనికి రావొద్దన్నారనే అక్కసుతో..

• వ్యక్తిపై కత్తితో దాడికి యత్నం

నెల్లూరు(క్రైమ్): పని నుంచి తొలగించారనే అక్కసుతో ఎలక్ట్రీషియన్‌పై సహాయకుడు కత్తితో దాడికి యత్నించిన ఘటనపై కేసును వేదాయపాళెం పోలీసులు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరు నగరపాలక సంస్థలో అవుట్‌సోర్సింగ్‌లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన ఉద్దేష్.. నగరానికి చెందిన పవన్‌ను సహాయకుడిగా రెండు నెలల క్రితం పెట్టుకున్నారు. మద్యం మత్తులో పవన్ పలుమార్లు అసభ్యపదజాలంతో దూషించసాగారు. దీంతో పనిలోకి రావొద్దని సూచించారు. ఈ క్రమంలో పూటుగా మద్యాన్ని మంగళవారం సేవించిన పవన్, ఎలక్ట్రీషియన్ ఇంటికెళ్లి చంపేస్తానంటూ కత్తితో దాడికి యత్నించారు. ఇంట్లోకి వెళ్లి తలుపు గడియపెట్టుకోవడంతో పవన్ వెళ్లిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని తెలుగుగంగ సబ్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉంటాయని ఆ శాఖ టౌన్ ఈఈ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ, జెడ్పీకాలనీ, సంజయ్‌గాంధీ నగర్, పొదలకూరు రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉంటాయని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

జేసీ సమావేశం

నెల్లూరురూరల్ : జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆయన చాంబర్‌లో జిల్లా పౌర సరఫరాల అధికారి విజయకుమార్, ఏఎస్‌ఓ అంకయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని సీఎస్‌డీటీలతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. 6-ఏ కేసుల పురోగతి, రైస్ కార్డుల ఈ-కేవైసీ, రైస్ కార్డుల సర్వీసులను వేగవంతం చేయాలని సూచించారు. మండలాల్లో ఉన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లాలోని సీఎస్‌డీటీలు, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వద్దు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డీసీఓ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సహకార సిబ్బంది తమ రోజువారీ విధుల్లో అలసత్వం తగదని, సక్రమంగా పనులు నిర్వహించాలని డీసీఓ గుర్రప్ప ఆదేశించారు. నగరంలోని డీసీఓ కార్యాలయంలో ఆయన సహకార సిబ్బంది, పీఏసీఎస్ సంఘాల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ హాజరును కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఫేషియల్ రికగ్నిజేషన్ పద్ధతిని విధిగా పాటించాలని, క్యాంపు రిజిస్టర్, మోమెంట్ రిజిస్టర్లను అమలు పరచాలన్నారు. జిల్లాలో నాలుగు పీఏసీఎస్ సంఘాల్లో కంప్యూటరీకరణను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి పీఏసీఎస్‌లలో రోజువారీ వ్యవహారాలను ఆన్‌లైన్‌లోనే జరపాలని ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని అన్ని కార్యాలయాల్లో నిర్వహించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో డీసీఏఓ తిరుపాల్‌రెడ్డి, కావలి, కందుకూరు డివిజనల్ సహకర అధికారులు రాజశేఖర్, రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు.

చలపతి, చెంచయ్యలకు నివాళి



నెల్లూరు(వీఆర్సీసెంటర్): డీవైఎఫ్‌ఐ నాయకులు గోను చలపతి, మేకల చెంచయ్యల వర్ధంతి సందర్భంగా సీపీఎం, డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. నక్కలగుంట వద్ద ఉన్న వారి స్మారక చిహ్నం వద్ద సీపీఎం రూరల్ నాయకులు కొండా ప్రసాద్, పెంచల నరసయ్యలు మాట్లాడుతూ డీవైఎఫ్‌ఐ నాయకులైన చలపతి, చెంచయ్యలను నగరంలో బీజేపీ గూండాలు అత్యంత పాశవికంగా హత్య చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధీర్, షాహీనాబేగం, శ్రీనివాసులు, రత్నం, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాల ప్రదానం



నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని అన్నదేవుల గోవిందురెడ్డి సరస్వతీ సమాజంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బుధవారం ప్రతిభా పురస్కారాలను బుధవారం అందజేశారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ సరస్వతీ సమాజం రీడింగ్‌రూమ్‌కు రూ.50 వేల విరాళం ప్రకటించారు. అనంతరం పురస్కారాలు అందుకున్న విద్యార్థులకు ప్రోత్సాహకంగా రూ.20 వేలు అందజేశారు. నూతన భోజనశాలను అన్నంగి ప్రసాద్, చాట్ల నరసింహారావుతో కలిసి వారు ప్రారంభించారు. ఉపాధ్యాయులు పి.మధుసూదన్‌రావు, ఎస్.ఆనంద్, కె.రవీంద్ర తదితరులను సన్మానించారు. కమిటీ సభ్యులు పి.రమణయ్య, ఎస్.కోటేశ్వరరావు, డి.వెంకటస్వామిరెడ్డి, వై.వెంకటేశ్వర్లు, రఘు, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, గురుబ్రహ్మం పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



నెల్లూరు(అర్బన్): రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ టి.మోహన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వారి సహకారంతో నగరంలోని వెంకటరామాపురంలో ఉన్న ఏపీజీబీ ప్రాంతీయ కార్యాలయంలో రక్తదాన కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా రక్తదానం లాంటి కార్యక్రమాలను తమ బ్యాంక్ చేపడుతోందన్నారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, జ్యువెలరీ అప్రైజర్స్ రక్తదానం చేశారు.

ఈ-కేవైసీ తప్పనిసరి



రైతులతో మాట్లాడుతున్న ఏఓ నాగమోహన్

నెల్లూరు సిటీ: అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతులు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని రూరల్ వ్యవసాయాధికారి(ఏఓ) నాగమోహన్ అన్నారు. రూరల్ మండలం దొంతాలి అంబాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కలుపు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యుత్‌శాఖ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ



మాట్లాడుతున్న ఎస్‌ఈ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ శాఖ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణను చేపడుతున్నట్లు ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ విజయన్ టౌన్ అధికారులను తెలిపారు. నగరంలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ మాట్లాడుతూ నగరంలో 61.6 శాతం మాత్రమే నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతోందని, మిగిలిన 38.4 శాతం సరఫరాలో అంతరాయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అధికారి వారి పరిధిలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలపై ఫ్యూజ్ ఆఫ్ కాల్,'లైన్‌మెన్ ఫోన్ నంబర్లను రాయించాలని, అదేవిధంగా విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలకు నిర్దేశించిన సమయానికి రావాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది వినియోగదారునికి సంతృప్తికర సేవలు అందించాలన్నారు.